వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ సోమవారం 02 నవంబర్ 2026

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:04 సంచిక: 147

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD



అది నినాదమే కాదు.. దృఢమైన నిబద్ధత

జానేశ్ జైలుకే!




దేశంలో విద్వేషాలకు తావులేదు. మేం ప్రేమించే వాళ్లం తప్పితే హింసకు పాల్పడేవాళ్లం కాదు. మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్ కుమార్‌లను మేం ద్వేషించడం లేదు. వారిపై మాకు శత్రుత్వం లేదు. ఇక్కడ ముఖ్యమైంది ప్రజల స్వేచ్ఛే. మేం ఎవర్నీ చంపం. దాడి చేయం. రాజ్యాంగానికి నష్టం చేకూర్చే ఏ పనినీ అంగీకరించం.రాహుల్‌గాంధీ

- మా తదుపరి లక్ష్యం మోదీ, అమిత్ షాలే
- భయంతో ఆ ముగ్గురికీ నిద్ర కరవైంది
- ఎంతటివారైనా చట్టం నుంచి తప్పించుకోలేరు
- సర్ ప్రక్రియకు నిరసనగా కదం తొక్కిన విపక్షాలు
- రాంలీలా మైదాన్‌లో భారీ బహిరంగ సభ
- ఒకే వాహనంలో తరలివెళ్లిన నేతలు



దిల్లీ: కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ జైలుకు వెళ్లడం ఖాయమని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. తమ తదుపరి లక్ష్యం ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాలేనని ప్రకటించారు. ఎన్నికల సంఘం (ఈసీ) నిర్వహిస్తున్న ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (సర్) విధానాన్ని, జ్ఞానేశ్ వైఖరిని నిరసిస్తూ 'ఓట్ బచావో... దేశ్ బచావో' పేరుతో ఆదివారం సాయంత్రం దిల్లీలోని రాంలీలా మైదానంలో ఇండియా కూటమి పార్టీలు నిర్వహించిన భారీ బహిరంగ సభనుద్దేశించి రాహుల్ మాట్లాడారు. అంతకుముందు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసం నుంచి నాయకులంతా ఓపెన్ టాప్ వాహనంలో సభా ప్రాంగణానికి -2వ పేజీలో



నేడు హైదరాబాద్‌లో అమిత్‌షా
మహా పాదయాత్ర

ఏర్పాట్లు పూర్తి చేసిన రాష్ట్ర భాజపా

'సర్'పై ఆరోపణలు తిప్పికొట్టే వ్యూహంతో కార్యక్రమానికి శ్రీకారం

హైదరాబాద్ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నేతృత్వంలో సోమవారం హైదరాబాద్‌లో జరగనున్న మహా పాదయాత్ర కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. సీఈసీ జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాలని కాంగ్రెస్, విపక్షాలు దిల్లీలో ఆదివారం సర్‌కు వ్యతిరేకంగా చేపట్టిన ర్యాలీకి దీటుగా హైదరాబాద్‌లో అమిత్‌షా పర్యటనను ప్రతిష్ఠాత్మకంగా తీసుకొని భాజపా ఏర్పాట్లు చేసింది. దిల్లీ నుంచి సోమవారం మధ్యాహ్నం ఒంటి గంటకు బేగంపేట విమానాశ్రయానికి చేరుకోనున్న అమిత్‌షా రోడ్డు మార్గం గుండా మధ్యాహ్నం 1.25 గంటలకు చార్మినార్ భాగ్యలక్ష్మి ఆలయాన్ని సందర్శించి, అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయనున్నారు. అనంతరం హోటల్ ఐటీసీ కాకతీయలో భోజన విరామంతోపాటు పార్టీ ముఖ్య నేతలతో భేటీ కానున్నారు. సాయంత్రం 4.10గంటలకు అబిడ్స్ నిజాం కళాశాల మైదానం ముందున్న బాబూ జగ్జీవన్‌రాం విగ్రహం వద్ద పాదయాత్ర ప్రారంభం కానుంది.అమిత్‌షాతోపాటు, కేంద్ర మంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్‌రావు, భాజపా ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్యకర్తలు ఇందులో పాల్గొననున్నారు. 'ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం-అరాచకవాదాన్ని అంతం చేద్దాం' నినాదంతో కొనసాగే ఈ పాదయాత్ర సుమారు గంటసేపు మోజంజాహి మార్కెట్ వరకు కొనసాగనుంది. సాయంత్రం 5.50 గంటలకు అమిత్‌షా ప్రసంగించనున్నారు. అనంతరం ఆయన తిరిగి దిల్లీ వెళ్లనున్నారు. అమిత్‌షా రాక నేపథ్యంలో ఏర్పాట్లను కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు రామచందర్‌రావులు ఆదివారం రాత్రి పరిశీలించి..భద్రతా అంశాలను పర్యవేక్షించారు. భాజపా రాష్ట్ర సహ ఇన్‌ఛార్జి అభయ్ పాటిల్, మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు డా. ఎన్.గౌతంరావు, వేముల అశోక్ తదితరులు పాల్గొన్నారు.



రైతులను మోసం చేసిన
భాజపా, కాంగ్రెస్

- మోదీ పత్తి కొనరు.. రేవంత్ సోయా కొనరు
- ఆదిలాబాద్ రైతు గర్జన సభలో కేటీఆర్ ధ్వజం
- కేసీఆర్ అంటే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లని వ్యాఖ్య
- ఏడాది ఓపిక పడితే భారాస ప్రభుత్వం వస్తుందని భరోసా

పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ అన్నపూర్ణగా ఎదిగింది. రైతులు పండించిన పంటల కొనుగోళ్లలో ఇబ్బందులు రాలేదు. విద్యుత్తు సమస్య తలెత్తలేదు. రైతుబంధు, రైతు బీమా చక్కగా అమలయ్యాయి. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిర్మించిన ఆదిలాబాద్ జిల్లాలోని చనాఖ-కోర్ట బ్యారేజీల కల సాకారమయ్యాయి.



మోదీ గద్దె దిగక తప్పదు

మన నినాదాలకు అమిత్‌షా గుండెలదరాలి

రాంలీలా మైదానం సందేశాన్ని గ్రామాల్లోకి తీసుకెళ్లాలి

ర్యాలీకి ముందు కార్యకర్తలకు సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు



తెలంగాణలో నేటి నుంచి
నాలుగు రోజులపాటు వర్షాలు

హైదరాబాద్: బంగాళాఖాతంలో ఏర్పడిన తుపాను 'మురసు' ప్రభావంతో తెలంగాణలో సోమవారం నుంచి గురువారం వరకు పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు, మరికొన్ని చోట్ల ఓ మోస్తరుగా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. మంగళవారం ఉదయం ఏపీలోని నెల్లూరు- నరసాపురం మధ్య తీవ్ర తుపానుగా మారి తీరం దాటుతుందని అంచనా వేస్తున్నారు. బుధ, గురువారాల్లో మధ్య తెలంగాణ జిల్లాల వరకు ఈ తుపాను ప్రయాణించి బలహీన పడొచ్చన్న అంచనాలు ఉన్నాయి. ఈ మేరకు హైదరాబాద్ వాతావరణ శాఖ డైరెక్టర్ ఎస్.స్టెల్లా రాష్ట్రంలో ఏ రోజు ఏ జిల్లాల్లో వర్షప్రభావం ఉంటుందో వివరించారు.

సోమవారం

ఆరు జిల్లాలకు ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేశారు. ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయి. మరో ఐదు జిల్లాలు హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, రంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, జనగామలలో భారీవర్షాలు, ఇతర జిల్లాల్లో ఓ మోస్తరుగా కురిసే అవకాశాలు ఉన్నాయి.

మంగళవారం

ఖమ్మం, సూర్యాపేట, మహబూబాబాద్ జిల్లాలకు రెడ్ ఎలర్ట్(20 సెం.మీకి పైగా) జారీ చేశారు. ఈ జిల్లాలో అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ జిల్లాలకు ఆరెంజ్ ఎలర్ట్ జారీ చేశారు.



స్థిరాస్తికి హైదరాబాద్ చిరునామా

ల్యాండ్ మాఫియా లేని నగరంగా తీర్చిదిద్దాలి

నరెడ్కో ప్రాపర్టీ షోలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి

మాదాపూర్ దేశంలో మోదీ నాయకత్వానికి ఎలాంటి గుర్తింపు ఉందో, దేశ స్థిరాస్తి(రియల్ ఎస్టేట్) రంగంలో హైదరాబాద్‌కు అదేస్థాయి గుర్తింపు ఉందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. నరెడ్కో (నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్) ఆధ్వర్యంలో మాదాపూర్ హైటెక్స్‌లో మూడు రోజుల పాటు నిర్వహించిన ప్రాపర్టీ షో ఆదివారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమానికి కిషన్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.'హైదరాబాద్‌ను ల్యాండ్ మాఫియా, భూకబ్జాలు లేని నగరంగా తీర్చిదిద్దాలి. అభివృద్ధి కోసం స్థలాలు తీసుకొని అనంతరం కోర్టు లిటిగేషన్ల కారణంగా బిల్డర్లు, కొనుగోలుదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం, న్యాయస్థానాలు, నరెడ్కో సమన్వయంతో పరిష్కరించాలి. రియల్ ఎస్టేట్ రంగం ద్వితీయ శ్రేణి నగరాలకూ విస్తరించాలి. ఆయా ప్రాంతాల్లో చిన్న రియల్ ఎస్టేట్ సంస్థలను ప్రోత్సహించి కొనుగోలుదారుల్లో నమ్మకాన్ని పెంచే బాధ్యతను నరెడ్కో తీసుకోవాలి. రాష్ట్ర జనాభాలో దాదాపు 50 శాతం మందికి సేవలు అందించే రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్రం అన్నివిధాలా సహకారం అందజేస్తుంది.ఈ రోడ్డు పూర్తయితే రియల్ ఎస్టేట్ విస్తరణకు మహర్దశ పడుతుంది. కేంద్ర ప్రభుత్వం మౌలిక వసతుల రంగానికి పెద్దపీట వేస్తోంది. హైదరాబాద్ అనుసంధానతను పెంచేందుకు మూడు ప్రధాన బుల్లెట్ రైలు కారిడార్ల ప్రాథమిక పనులు సాగుతున్నాయి.

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

రైతులను మోసం చేసిన భాజపా, కాంగ్రెస్



ఆదిలాబాద్: రైతులు పండించిన పత్తి పంటను సీసీఐ ద్వారా కొనుగోలు చేయించటంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, వరి ధాన్యం, సోయా పంటలను ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా కొనుగోలు చేయించటంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వైఫల్యం చెందారని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ రామారావు ధ్వజమెత్తారు. ప్రతి ఒక్కరి ఖాతాల్లో రూ. 15 లక్షల చొప్పున జమ చేస్తామని మోదీ, రైతులకు రూ. 15 వేల చొప్పున పెట్టుబడి సాయం చేస్తానంటూ రేవంత్‌రెడ్డి ప్రజలను నిలువునా దగా చేశారని మండిపడ్డారు. డబుల్ ఇంజిన్ సర్కార్ పేరిట ప్రగల్భాలు పలికిన మోదీ కార్పొరేట్ శక్తులకు, రైతు డిక్లరేషన్ అంటూ గొప్పలు చెప్పిన రేవంత్‌రెడ్డి వారానికోసారి దిల్లీకి వెళ్లి కాంగ్రెస్‌కు ఈఎంఐలు చెల్లించటానికి ప్రాధాన్యమిస్తున్నారే తప్పితే ప్రజల బాగోగులు పట్టించుకోవటం లేదని కేటీఆర్ దుయ్యబట్టారు.భారాస రైతు గర్జన సభలో ప్రసంగిస్తున్న కేటీఆర్. చిత్రంలో మాజీ మంత్రి జోగు రామన్న, దుర్గం చిన్నయ్య, ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, అనిల్ జాదవ్, ఖానాపూర్ భారాస ఇన్‌ఛార్జి జాన్సన్ నాయక్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్, మాజీ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి, జడ్పీ మాజీ ఛైర్మన్ జనార్దన్ రాథోడ్ తదితరులుఆదిలాబాద్ డైట్ మైదానంలో ఆదివారం రాత్రి మాజీ మంత్రి జోగు రామన్న అధ్యక్షతన నిర్వహించిన భారాస రైతు గర్జన సభలో పాల్గొన్న కేటీఆర్ భాజపా, కాంగ్రెస్‌లపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు. ‘కేసీఆర్ అంటేనే కాలువలు, చెరువులు, రిజర్వాయర్లు. పదేళ్ల భారాస పాలనలో తెలంగాణ అన్నపూర్ణగా ఎదిగింది. రైతులు పండించిన పంటల కొనుగోళ్లలో ఇబ్బందులు రాలేదు. విద్యుత్తు సమస్య తలెత్తలేదు. రైతుబంధు, రైతు బీమా చక్కగా అమలయ్యాయి. కల్పతరువు లాంటి కాళేశ్వరం ప్రాజెక్టు, మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి నిర్మించిన ఆదిలాబాద్ జిల్లాలోని చనాఖ-కోర్ట బ్యారేజీల కల సాకారమయ్యాయి. గుండెనిండా తెలంగాణ ఆస్తిత్వంతో కేసీఆర్ 70 లక్షల మంది ఖాతాల్లో రూ. 73 వేల కోట్ల రైతుబంధు సొమ్ము వేశారు. సింగరేణిని లాభాల్లో నడిపారు. కానీ వరంగల్ రైతు డిక్లరేషన్ పేరిట 34 హామీలిచ్చిన రేవంత్‌రెడ్డి.. ఇప్పుడు ఎల్‌నినో సాకు చూపి వ్యవసాయం చేయాలంటే రైతులు సెల్ఫ్ డిక్లరేషన్ ఇవ్వాలంటున్నారు.సింగరేణిలో 70 మిలియన్ టన్నుల బొగ్గు కుంభకోణం చేసి సంస్థను దివాలా తీయించారు.

కరెంటు ఇవ్వటం లేదు. కాళేశ్వరం నీటిని తోడి పోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు లేఖ రాస్తే.. వారిని చర్లపల్లి జైల్లో పెట్టాలంటూ దూషించారు. లేని ఎల్‌నినోను తెరపైకి తెచ్చి రేవంత్‌రెడ్డి బాధ్యతలను తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారు.



జ్ఞానేశ్ జైలుకే!

‘ఓట్ బచావో... దేశ్ బచావో’ ర్యాలీలో రాహుల్



చెందిన కార్యకర్తలు, నాయకుల సంగమంలా సాగిన ఈ కార్యక్రమంలో రాహుల్ భావోద్వేగపూరితంగా మాట్లాడారు. ‘నేను కొవిడ్ సమయంలో చెప్పిన మాట సత్యమైంది. ఇప్పుడూ నిజమే అవుతుంది. పదవి నుంచి జ్ఞానేశ్ కుమార్ తప్పుకోవడం... కటకటాల్లోకి వెళ్లడం ఖాయం. తదుపరి లక్ష్యం నరేంద్ర మోదీ, అమిత్ షాలే. వాళ్లు ఇప్పటికే భయపడుతున్నారు. ముగ్గురూ నిద్రలేని రాత్రుళ్లు గడుపుతున్నారు. న్యాయ పరిభాషలో వారు చేసింది అత్యంత అరుదైన నేరం. చట్టం నుంచి ఎంతటి వారైనా తప్పించుకోలేరు. శిక్ష అనుభవించక తప్పదు” అని రాహుల్ పేర్కొన్నారు. దేశంలో సామాన్యులకు ఒక న్యాయం, సంపన్నులకు ఒక న్యాయం జరుగుతోందని, ఇలాంటి సంస్కృతిని తామెంత మాత్రం సహించబోమని స్పష్టం చేశారు. మోదీ, అమిత్ షాల మాదిరి విద్వేషాన్ని పెంచి పోషించకుండా ప్రేమతో తాము దేశాన్ని మరోసారి సరైన దారిలో పెడతామని ప్రకటించారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని అంతరించిపోనివ్వం.. రాజ్యాంగానికి నష్టం కలగనివ్వబోమని ఇక్కడి నుంచి అందరూ వినిపిస్తున్నది దేశ యువత, రైతులు, కార్మికుల గొంతే తప్పితే రాజకీయ పార్టీల గొంతు కాదని పేర్కొన్నారు.

ఏళ్ల తరబడి ఓట్ల చోరీ

“దేశంలో ఏళ్ల తరబడి ఓట్ల చోరీ జరుగుతోంది. పశ్చిమ బెంగాల్, మధ్యప్రదేశ్, హరియాణా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, కర్ణాటక అసెంబ్లీలతోపాటు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఈవీఎంల ద్వారా; ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించడం, చేర్చడంద్వారా ఓట్లు చోరీచేశారు. 2024 ఎన్నికల తర్వాత ఓటర్ల జాబితా నుంచి 13.5 కోట్ల మంది ఓటర్లను తొలగించారు. గత ఎన్నికల్లో ఎన్డీయే, ప్రతిపక్షాల మధ్య ఓట్ల తేడా 3శాతమే. ఆ తర్వాత 15% మందిని తొలగించారు. అంటే వీరంతా ఓటేసిన ఆ ఎన్నిక చట్టవిరుద్ధమని ఈసీయే చెప్పినట్లయింది. జ్ఞానేశ్ హయాంలో జరిగింది చిన్న చోరీ కాదు. ప్రజల గొంతును, హక్కును చోరీ చేశారు. దీన్ని దేశద్రోహం అంటారు. జ్ఞానేశ్ లేకుండా మోదీ ప్రధాని, అమిత్ షా హోం మంత్రి అయ్యేవారు కాదు. ఆరెస్సెస్ ఈ దేశంలోని వ్యవస్థలన్నింటినీ గుప్పిట్లో పెట్టుకుంది. మొత్తం ప్రజాధనం అంబానీ, అదానీ చేతుల్లోకి వెళ్తోంది. వాళ్లకు సంబంధించిన లక్షల కోట్ల రూపాయల రుణాలు ఒక్క క్షణంలో మాఫీ అవుతున్నాయి. రైతులు, కార్మికులు, చిరు వ్యాపారుల పిల్లలు బ్యాంకుల నుంచి తీసుకున్న రుణం తిరిగి చెల్లించకపోతే చెప్పులతో కొట్టి 2 నిమిషాల్లో జైళ్లలో వేస్తున్నారు. ఇద్దరు ముగ్గురికే పరిమితమైన దేశం మనకు అవసరం లేదు. కన్నుపడిన వ్యవస్థలు, ఓడరేవులు, రైల్వే స్టేషన్లు, విమానాశ్రయాలు, విద్యుత్తు సంస్థలను అదానీ కబ్జా చేసుకునే అవకాశం సృష్టించారు. మోదీ ఎక్కడికీ పోరని అమిత్ షా అంటున్నారు.

మోదీ గద్దె దిగక తప్పదు



దిల్లీ: రాంలీలా మైదానంలో కాంగ్రెస్ కార్యకర్తలు తీసుకుంటున్న దీక్షతో నరేంద్రమోదీ గద్దె కూలక తప్పదు. ఆయన గుజరాత్‌కు వెళ్లక తప్పదు’ అని సీఎం రేవంత్ రెడ్డి ధ్వజమెత్తారు. ‘మన రాష్ట్రం నుంచి 15 వేల మందిని దిల్లీకి తీసుకురావాలని.. తెలంగాణ బలాన్ని, గళాన్ని ఇక్కడ వినిపించాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ ప్రయత్నించారు. రైల్వేశాఖ ఆఖరి నిమిషం వరకు రైళ్లు ఇస్తామని చెప్పి.. మాట తప్పింది. రైళ్లను ఆపగలిగారు కానీ.. తెలంగాణ నుంచి వచ్చి దిల్లీలో కదం తొక్కిన వేల మందిని ఆపగలిగారా? ప్రధాని నరేంద్రమోదీ, హోంమంత్రి అమిత్‌షా, సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌లు మన సంకల్పాన్ని అడ్డుకోగలిగారా? తెలంగాణ బలం, గళం ముందు వారు తలవంచక తప్పలేదు. నరేంద్రమోదీ.. మీ ఐటీ, ఇంటెలిజెన్స్ బిల్డింగ్‌ల నుంచి ఒక వీడియో తీయండి.. ఆనాడు రావణుడిని సంహరించే సమయంలో రాముడికి తోడుగా వానరసైన్యం లంకపై కదం తొక్కిన మాదిరే.. మా తెలంగాణ సైన్యం రావణుడైన నరేంద్రమోదీని ఓడించడానికి దిల్లీకి వచ్చింది. ఇక విజయం సాధించేవరకు విశ్రమించబోమని’ సీఎం పేర్కొన్నారు.దిల్లీలోని రాంలీలా మైదానంలో నిర్వహించిన ర్యాలీ కోసం విచ్చేసిన తెలంగాణ మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలకు తెలంగాణ భవన్‌లో సీఎం రేవంత్ రెడ్డి ఆదివారం ఉదయం దిశానిర్దేశం చేశారు. నవంబరు 2న హైదరాబాద్‌కు రాబోయే కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షాకు గుండెలు అదిరేలా కాంగ్రెస్ కార్యకర్తల నినాదాలు వినిపించాలని రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు.

అది నినాదమే కాదు.. దృఢమైన నిబద్ధత



దిల్లీ: దేశంలో పేదరిక నిర్మూలన అనేది తమ ప్రభుత్వ నినాదం మాత్రమే కాదని.. అదొక దృఢమైన నిబద్ధత అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్‌లో అత్యంత వేగంగా పేదరికం తగ్గిందంటూ ప్రపంచ బ్యాంకు నివేదిక పేర్కొనడంపట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. బాలీవుడ్ చిత్రం ‘దన్వీ’లోని స్ఫూర్తిదాయకమైన ‘థాన్‌లియా’ పాటను నేపథ్య సంగీతంగా ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్టు పెట్టిన మోదీ.. ప్రపంచంలోనే అత్యంత వేగంగా పేదరికం తగ్గుతున్న దేశాల్లో భారత్ ఒకటిగా ఉండటం గొప్ప విషయమని.. ప్రపంచ బ్యాంకు ఇదే విషయాన్ని వెల్లడించిందని తెలిపారు. ‘గరీబీ హటావో’ అంటూ కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ప్రచారం మాత్రమే చేసిందని ఎద్దేవా చేశారు. ఆరేళ్లలో 13.4 కోట్ల మందికి ఉపాధి కల్పించామని వివరించారు.

వైవిధ్యంలో ఏకత్వమే భారతదేశ అసలైన బలం

భాషలు, సంస్కృతులు దేశ ఐక్యతకు పునాదులు
రాష్ట్రాల స్థాపన దినోత్సవంలో గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
ప్రత్యేక ఆకర్షణగా సాంస్కృతిక కార్యక్రమాలు

హైదరాబాద్, నవంబర్ 1,2026:



భారతదేశంలోని భాషా, సాంస్కృతిక, ప్రాంతీయ వైవిధ్యాలు జాతీయ ఐక్యతకు బలమైన పునాదులని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. వివిధ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల స్థాపన దినోత్సవాలను ఒకే వేదికపై నిర్వహించడం ‘ఏక్ భారత్.. శ్రేష్ఠ భారత్’ స్ఫూర్తికి నిదర్శనమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆశయాలకు అనుగుణంగా దేశ ఐక్యతను మరింత బలోపేతం చేసే ఈ కార్యక్రమం హైదరాబాద్‌లో జరగడం ఆనందంగా ఉందన్నారు.

ఆదివారం సాయంత్రం లోక్‌భవన్ సంస్కృతి కమ్యూనిటీ హాల్ లో ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, హర్యానా, కర్ణాటక, కేరళ, మధ్యప్రదేశ్, పంజాబ్, తమిళనాడు రాష్ట్రాలతో పాటు అండమాన్ నికోబార్ దీవులు, చండీగఢ్, ఢిల్లీ, లక్షద్వీప్, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతాల అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.

రాష్ట్ర గవర్నర్ శ్రీ శివ ప్రతాప్ శుక్లా, తన సతీమణి శ్రీమతి జానకి శుక్లా తో కలిసి జ్యోతి ప్రజ్వలనతో వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ..

హైదరాబాద్ నగరాన్ని మినీ భారతంగా అభివర్ణించారు. దేశంలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలను తెలంగాణ ఎల్లప్పుడూ ఆప్యాయంగా ఆహ్వానిస్తోందని, సమ్మిళిత సంస్కృతి, పరస్పర సామరస్యంతో ఈ ప్రాంతం అభివృద్ధి చెందుతోందని తెలిపారు.

భారతదేశ ఐక్యత, సమగ్రతకు సర్దార్ వల్లభాయ్ పటేల్ అందించిన సేవలు చిరస్మరణీయమని గవర్నర్ అన్నారు. అక్టోబర్ 31న జాతీయ ఐక్యతా దినోత్సవాన్ని నిర్వహించుకున్నామని, నేడు వివిధ రాష్ట్రాల స్థాపన దినోత్సవాలను జరుపుకోవడం ద్వారా దేశ ఐక్యత నిదర్శనం అన్నారు.భాషా ప్రాతిపదికన రాష్ట్రాలు ఏర్పడినా.. అన్ని రాష్ట్రాలు పరస్పరం అనుసంధానమై ఉన్నాయని వివరించారు.

ప్రతి రాష్ట్రానికీ ప్రత్యేక చరిత్ర, భాష లు సాంస్కృతిక సంగమం దేశ వైవిధ్యాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు.

ఒక రాష్ట్రం నుంచి మరో రాష్ట్రానికి వెళ్లి స్థిరపడిన ప్రజలు తమ సొంత సంప్రదాయాలను పాటిస్తూనే స్థానిక సంస్కృతులను కూడా ఆచరిస్తున్నారని చెప్పారు. రాజస్థాన్ నుంచి వచ్చి హైదరాబాద్‌లో స్థిరపడిన ప్రజలు తమ సంప్రదాయాలతో పాటు ఇక్కడి బతుకమ్మ వంటి పండుగలను కూడా జరుపుకోవడం ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు.

సమష్టి కృషితోనే వికసిత భారత్

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన ‘సబ్‌కా సాథ్.. సబ్‌కా వికాస్.. సబ్‌కా విశ్వాస్.. సబ్‌కా ప్రయాస్’ స్ఫూర్తితో వికసిత భారత్ దిశగా ముందుకు సాగాలని గవర్నర్ పిలుపునిచ్చారు. ఆత్మనిర్భరత, సమ్మిళిత అభివృద్ధి, మానవీయ విలువలకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. విద్య, వ్యాపార రంగాల సాధికారత, మహిళా నాయకత్వం, పర్యావరణ పరిరక్షణ, సమాజంలోని చివరి వ్యక్తి వరకు సుపరిపాలన అందించడం అభివృద్ధిలో కీలకమని పేర్కొన్నారు.

సమాజంలోని ప్రతి వర్గం, ప్రతి ప్రాంతం దేశ ప్రగతిలో భాగస్వామ్యమైనప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

నేషనల్ రియల్ ఎస్టేట్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ నిర్వహించిన 16వ ఎడిషన్ ‘తెలంగాణ ప్రాపర్టీ షో’ ముగింపు కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ..

ప్రతి భారతీయుడికి సొంతిల్లు అనేది ఒక కల. సొంతింటితో భవిష్యత్తుపై ఒక నమ్మకం, భద్రత కలుగుతుంది. దేశ ఆర్థికాభివృద్ధితో పాటు, ప్రజల ఆకాంక్షలు, ఆశలతో రియల్ ఎస్టేట్ రంగం ముడిపడి ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ అసాధారణ వేగంతో అభివృద్ధి చెందుతోంది. నేషనల్ హైవేలు రోజుకు సుమారు 34 కిలోమీటర్ల మేర నిర్మాణం జరుగుతోంది. గత 12 ఏళ్లలో జాతీయ రహదారుల నెట్‌వర్క్ 61 శాతం విస్తరించింది. రైల్వేల్లో 99 శాతం విద్యుదీకరణ సాధించాం. తెలంగాణలో 100 శాతం రైల్వే లైన్ల విద్యుదీకరణ జరిగింది. వందేభారత్ రైళ్లు సికింద్రాబాద్ నుంచి తిరుపతి, చెన్నై, బెంగళూరు, పుణే వంటి నగరాలకు నడుస్తున్నాయి. 42 రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు జరుగుతున్నాయి. 2014 నుంచి ఇప్పటివరకు 37 వేలకు పైగా ఆధునిక రైల్వే కోచ్‌లను తయారు చేశాం.2014లో దేశంలో 74 విమానాశ్రయాలు మాత్రమే నడిచేవి. ప్రస్తుతం మోదీ గారి నేతృత్వంలో ఆ సంఖ్య 165కు చేరింది. 2014లో 5 నేషనల్ వాటర్ వేస్ మాత్రమే ఉండేవి. ప్రస్తుతం 32 వాటర్ వేస్‌ను అందుబాటులోకి తీసుకొచ్చాం. సమాచార, కమ్యూనికేషన్ టెక్నాలజీ సేవల ఎగుమతుల్లో ప్రపంచంలోనే భారత్ మొదటి స్థానంలో ఉంది. ఔషధ ఉత్పత్తి పరిమాణంలో మూడో స్థానంలో నిలిచాం. ప్రపంచ జనరిక్ ఔషధ అవసరాల్లో 20 శాతానికి పైగా భారత్ నుంచే సరఫరా అవుతున్నాయి. క్రూడ్ స్టీలు ఉత్పత్తి 2014లో 81.7 మిలియన్ టన్నుల నుంచి 2026 నాటికి 170 మిలియన్ టన్నులకు పెరిగింది.డిజిటల్ చెల్లింపుల వ్యవస్థలో యూపీఐ విప్లవాత్మక మార్పు తీసుకొచ్చింది. ప్రస్తుతం ప్రతి నెలా 14 నుంచి 22 బిలియన్ల డిజిటల్ లావాదేవీలు జరుగుతున్నాయి. 2014లో 400గా ఉన్న స్టార్టప్‌ల సంఖ్య ప్రస్తుతం 1.57 లక్షలు దాటింది. 100కు పైగా యూనికార్న్ సంస్థలు ఏర్పడ్డాయి.

తెలంగాణ ఆయిల్‌పామ్ రంగంలో సరికొత్త చరిత్ర

టీజీ ఆయిల్ ఫెడ్ రికార్డు స్థాయి ప్రగతి.. రైతులకు రూ.1,100 కోట్ల చెల్లింపులు ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్‌లో 44.60 శాతం వృద్ధి ఒకే ఏడాదిలో 4.74 లక్షల మెట్రిక్ టన్నుల గెలల ప్రాసెసింగ్ ప్రభుత్వ రంగంలో తొలి ఆయిల్‌పామ్ రిఫైనరీ ఏర్పాటుకు శ్రీకారం



తెలంగాణలో ఆయిల్‌పామ్ సాగు, ప్రాసెసింగ్ రంగాల అభివృద్ధిలో తెలంగాణ కోఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ (టీజీ ఆయిల్ ఫెడ్) 2025-26 సంవత్సరంలో సరికొత్త చరిత్ర సృష్టించింది. రైతులకు మెరుగైన సేవలు అందించడం, ప్రాసెసింగ్ సామర్థ్యాన్ని పెంచడం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం, పారిశ్రామిక మౌలిక సదుపాయాలను విస్తరించడం వంటి అంశాల్లో గణనీయమైన పురోగతి సాధించింది. గత ఏడాదితో పోలిస్తే గెలల (ఖీఖీడీ) ప్రాసెసింగ్‌లో ఏకంగా 44.60 శాతం వృద్ధిని నమోదు చేయడం ఈ విజయానికి నిదర్శనం.2024-25 సంవత్సరంలో 3,27,803 మెట్రిక్ టన్నుల గెలలను ప్రాసెస్ చేసిన టీజీ ఆయిల్ ఫెడ్.. 2025-26లో ఏకంగా 4,73,997 మెట్రిక్ టన్నులను ప్రాసెస్ చేసింది. గత ఏడాదితో పోలిస్తే అదనంగా 1,46,194 మెట్రిక్ టన్నుల ప్రాసెసింగ్ చేపట్టి 44.60 శాతం వృద్ధిని సాధించింది. తక్కువ వయస్సు కలిగిన అప్పారావుపేట, నర్మెట్ట ఆయిల్‌పామ్ తోటల నుంచి వచ్చిన సుమారు 1.50 లక్షల మెట్రిక్ టన్నుల గెలెలను సైతం సమర్థవంతంగా ప్రాసెస్ చేస్తూ 19.62 శాతం ఆయిల్ ఎక్స్‌ట్రాక్షన్ రేషియో (ఞజు=) సాధించడం విశేషం.కొత్తగా ఏర్పాటు చేసిన నర్మెట్ట ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని పూర్తి సామర్థ్యంతో విజయవంతంగా నిర్వహించడం ద్వారా ప్రాసెసింగ్ రంగంలో మరో కీలక మైలురాయిని అధిగమించింది. అంతేకాకుండా ప్రభుత్వ రంగంలోనే తొలిసారిగా ఆయిల్‌పామ్ రిఫైనరీ ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. ఇది తెలంగాణ ఆయిల్‌పామ్ పరిశ్రమ అభివృద్ధిలో చారిత్రక ముందడుగుగా నిలవనుంది. 2025-26 సంవత్సరంలో ఒక నెలలో అత్యధికంగా 50,150 మెట్రిక్ టన్నుల గెలలను ప్రాసెస్ చేసింది. గత ఏడాది నమోదైన 39,840 మెట్రిక్ టన్నులతో పోలిస్తే 10,310 మెట్రిక్ టన్నుల

అదనపు ప్రాసెసింగ్ సాధించింది. అలాగే రోజువారీ ప్రాసెసింగ్‌లోనూ గత ఏడాది 1,650 మెట్రిక్ టన్నుల రికార్డును అధిగమించి 1,850 మెట్రిక్ టన్నుల గెలలను ప్రాసెస్ చేసింది. అశ్వారావుపేట ప్రాసెసింగ్ యూనిట్ ఒక్కటే ఈ ఏడాది 1,01,495 మెట్రిక్ టన్నుల గెలలను ప్రాసెస్ చేయడం విశేషం.

పోటీ పరీక్షలతో.. విజ్ఞానం, ఆత్మవిశ్వాసం.



- నిజామాబాద్ సబ్ డివిజన్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు అమరగని మోహన్.

సత్యశోధక్ పాఠశాలలో కేంద్ర తపాలా శాఖ ఆధ్వర్యంలో 'దీన్ దయాళ్ స్పార్ష్ యోజన' రాష్ట్రస్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్ష.

వేగుచుక్క న్యూస్, సిరికొండ:

విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభా సామర్థ్యాలను వెలికితీయడంతో పాటు, విషయ పరిజ్ఞానం, ఆలోచనా శక్తి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంలో పోటీ పరీక్షలు కీలక పాత్ర పోషిస్తాయని నిజామాబాద్ సబ్ డివిజన్ తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు అమరగని మోహన్ పేర్కొన్నారు. కేంద్ర తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'దీన్ దయాళ్ స్పార్ష్ యోజన' రాష్ట్రస్థాయి జనరల్ నాలెడ్జ్ పోటీ పరీక్షను ఆదివారం సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థి దశ నుంచే పోటీ పరీక్షల పట్ల ఆసక్తి, అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. పాఠ్యాంశాలతో పాటు జనరల్ నాలెడ్జ్‌పై పట్టు సాధించడం ఉన్నత విద్యా అవకాశాలను అందిపుచ్చుకోవడానికి, భవిష్యత్తులో లక్ష్యాలను చేరుకోవడానికి ఎంతగానో దోహదపడుతుందని వివరించారు.తపాలా శాఖ ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న దీన్ దయాళ్ స్పార్ష్ యోజన ద్వారా 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు చదువుతున్న, పోస్టల్ ఫిలాటెలీ ఖాతా కలిగిన విద్యార్థులకు ఏటా ప్రతిభా పరీక్షలు నిర్వహించి, అర్హత సాధించిన విజేతలకు ఉపకార వేతనాలు అందజేస్తూ ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం ద్వారా విద్యార్థుల్లో తపాలా శాఖపై అవగాహన పెంపొందించడంతో పాటు, తపాలా బిళ్లల సేకరణ (ఫిలాటెలీ) పట్ల ఆసక్తిని పెంచడం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యా, విజ్ఞాన రంగాల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

అనంతరం పరీక్షకు హాజరైన విద్యార్థులకు తపాలా శాఖ తరఫున పరీక్షా సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య, సంబంధిత తపాలా శాఖ అధికారులు ప్రవీణ్, నవీన్, ప్రదీప్, సాయన్న, ఆశిష్, స్నేహిత్, లింగం పాఠశాల ఉపాధ్యాయులు గంగారెడ్డి, రవి, రాజు తదితరులు పాల్గొన్నారు.



టీచర్ల హేతుబద్ధీకరణ ఉత్తర్వులను సవరించాలి.

- పీఆర్సీ రిపోర్టు బహిర్గతపరిచి, వెంటనే అమలు చేయాలి.

- సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలి.

- టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్.

వేగుచుక్క న్యూస్, హైదరాబాద్:

టీచర్ల హేతుబద్ధీకరణ ఉత్తర్వులను సవరించాలనీ, పీఆర్సీ రిపోర్టు బహిర్గతపరిచి, వెంటనే అమలు చేయాలనీ, సీపీఎస్ విధానాన్ని రద్దుచేయాలనీ టిపిటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కమిటీ సమావేశం ఆదివారం హైదరాబాద్ లోని రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు చకినాల అనిల్ కుమార్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతిలు మాట్లాడుతూ, ప్రాథమిక పాఠశాలల్లో 60 విద్యార్థులకు ఇద్దరు టీచర్లు ఉండాలనే హేతుబద్ధీకరణ ఉత్తర్వులు 25 ను వెంటనే సవరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సంఖ్యతో సంబంధం లేకుండా ప్రాథమిక పాఠశాలలకు తరగతికి ఒక టీచర్ ను కెటాయించాలన్నారు. టీచర్లను తరగతి గదికి దూరంచేసే విధంగా నిర్వహిస్తున్న ఆన్ లైన్ కార్యక్రమాలను, ఇబ్బడి ముబ్బడిగా నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాలను



రద్దుచేయాలని కోరారు. పీఆర్సీ రిపోర్టును వెంటనే తెప్పించుకొని, ఫిట్మెంట్ ప్రకటించి అమలు చేయాలని కోరారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని, 2003 డీఎస్సీ టీచర్లకు పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని, సమగ్ర శిక్ష ఉద్యోగులకు కనీస వేతన చట్టాన్ని అమలుచేయాలన్నారు.మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, ఉద్యోగుల ఆరోగ్య పథకాన్ని వర్తింపజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఏయిడెడ్ పాఠశాలలను ప్రభుత్వం విద్యాశాఖ లో విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ప్రత్యేక ఆహ్వానితులుగా ఉపాధ్యాయ దర్శిని ప్రధాన సంపాదకులు పి. నాగిరెడ్డి, అసోషియేట్ అధ్యక్షులు జి. తిరుపతి రెడ్డి, అదనపు ప్రధాన కార్యదర్శి ముత్యాల రవిందర్, ఉపాధ్యక్షులు పి.నారాయణమ్మ,

యం. లక్ష్మయ్య యాదవ్ కార్యదర్శులు ఎస్. విజయ్, బోగ రమేష్, దామెర రాజయ్య లు పాల్గొన్నారు.

హైదరాబాద్ హైటెక్ మారథాన్‌లో.. "సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్" ప్రతిభ.



- 42.195 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌ను 6 గంటల 18 నిమిషాల్లో పూర్తి.

వేగుచుక్క న్యూస్:

హైదరాబాద్ హైటెక్ మారథాన్‌లో.. "సబ్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్" ఉత్తమ ప్రతిభ కనబరిచారు. 42.195 కిలోమీటర్ల ఫుల్ మారథాన్‌ను 6 గంటల 18 నిమిషాల్లో పూర్తి చేసి యువతకు ఆదర్శంగా నిలిచాడు హైదరాబాద్‌లో అది వారం ఎన్ ఇబి స్పోర్ట్స్ ఆధ్వర్యంలో హైటెక్ మారథాన్ నిర్వహించారు. దీనిలో నిజామాబాద్ విజిలెన్స్ అండ్ ఏపిటిఎస్ పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న డి. సుధాకర్ ఫుల్ మారథాన్‌లో పాల్గొని విశేష ప్రతిభ కనబరిచారు.మొత్తం 42.195 కిలోమీటర్ల దూరాన్ని 6 గంటల 18 నిమిషాల్లో విజయవంతంగా పూర్తి చేశారు. ఇది ఆయన జీవితంలో రెండవ ఫుల్ మారథాన్ కావడం విశేషం. ఈ ఏడాది ఇప్పటివరకు రెండు హాఫ్ మారథాన్లు, రెండు ఫుల్ మారథాన్లు పూర్తి చేసి తన పరుగుల ప్రస్థానంలో మరో మైలురాయిని అధిగమించారు. పోలీస్ శాఖలో బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూనే, శారీరక దృఢత్వం, ఆరోగ్యం, క్రమశిక్షణకు ప్రాధాన్యతనిస్తూ పరుగును తన జీవితంలో భాగంగా చేసుకున్నారు.

విలేజ్ టూ విజన్ లక్ష్యం: సుధాకర్.

పరుగులు కేవలం పతకాలు, రికార్డుల కోసం మాత్రమే కాకుండా ఆరోగ్యకరమైన జీవనశైలి, మానసిక ధైర్యం, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవడానికి ఎంతో ఉపయోగపడతాయని సుధాకర్ అభిప్రాయపడ్డారు. విధి నిర్వహణతో పాటు ఫిట్‌నెస్‌కు సమయం కేటాయిస్తూ యువతకు ఆరోగ్యం, క్రమశిక్షణ, పట్టుదల ప్రాముఖ్యతను తెలియజేయడమే తన విలేజ్ టూ విజన్ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

అర్ధశతాబ్దపు ప్రస్థానం

మహిళా క్రికెట్‌కు స్వర్ణోత్సవం!

- భారత మహిళల తొలి టెస్టుకు నేటితో 50 ఏళ్లు
- 1976 అక్టోబర్ 31న వెస్టిండీస్‌తో చారిత్రక అరంగేట్రం
- తొలి మ్యాచ్‌లోనే ఐదు వికెట్లతో మెరిసిన శుభాంగి కులకర్ణి
- అంతర్జాతీయ క్రికెట్‌లో తొలి సిక్సర్ బాదిన శాంతా రంగస్వామి
- ఐదు దశాబ్దాల మహిళా క్రికెట్ ప్రయాణాన్ని గుర్తుచేసిన బీసీసీఐ
- మాజీ కెప్టెన్లకు ప్రత్యేక సత్కారం.. నాటి త్యాగాలకు ఘన నివాళి



బెంగళూరు, అక్టోబర్ 31 : భారత మహిళల క్రికెట్ చరిత్రలో అక్టోబర్ 31కు ప్రత్యేక స్థానం ఉంది. సరిగ్గా 50 ఏళ్ల క్రితం ఇదే రోజు భారత మహిళల జట్టు అంతర్జాతీయ టెస్టు క్రికెట్‌లో తొలి అడుగు వేసింది. 1976 అక్టోబర్ 31న బెంగళూరులోని ఎం.చిన్నస్వామి స్టేడియంలో వెస్టిండీస్‌తో తొలి అధికారిక టెస్టు మ్యాచ్ ఆడింది. ఆ చారిత్రక ఘట్టానికి అర్ధశతాబ్దం పూర్తయిన సందర్భంగా భారత క్రికెట్ నియంత్రణ మండలి ప్రత్యేకంగా స్పందించింది. సామాజిక మాధ్యమాల్లో మహిళల క్రికెట్ ప్రస్థానాన్ని గుర్తుచేస్తూ ప్రత్యేక సందేశాన్ని పంచుకుంది. భారత మహిళల క్రికెట్ అభివృద్ధికి పునాదులు వేసిన మాజీ కెప్టెన్లను సత్కరించి వారి సేవలను కొనియాడింది.

అదే మ్యాచ్‌లో భారత కెప్టెన్ శాంతా రంగస్వామి మరో చారిత్రక ఘట్టాన్ని నమోదు చేసింది. వెస్టిండీస్ బౌలర్ ప్యాట్రిషియా విటేకర్ బౌలింగ్‌లో లాంగ్ ఆన్, మిడ్ వికెట్ మధ్య భారీ సిక్సర్ బాదింది. భారత మహిళల అధికారిక అంతర్జాతీయ క్రికెట్‌లో నమోదైన తొలి సిక్సర్‌గా అది చరిత్రలో నిలిచింది. భారత్ 269 పరుగులకు ఆరు వికెట్ల వద్ద తొలి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసి విజయానికి ప్రయత్నించింది. అయితే చివరి రోజు ఆట ఆలస్యంగా ప్రారంభం కావడంతో మూడు రోజుల టెస్టు డ్రాగా ముగిసింది. నేడు భారత మహిళల క్రికెట్ ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు సంపాదించుకుంది. హర్మన్‌ప్రీత్ కౌర్, స్మృతి మంధాన, షఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్ వంటి స్టార్ క్రికెటర్లు కోట్లాది మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. బీసీసీఐ ఒప్పందాలు, మహిళల ప్రీమియర్ లీగ్, వాణిజ్య బలమైన పునాదిగా నిలిచింది. క్రికెట్‌కు పుట్టిల్లుగా పేరొందిన లార్డ్స్ మైదానంలో మహిళల టెస్టు క్రికెట్‌కు ప్రత్యేక గుర్తింపు లభించింది. పురుషుల తొలి టెస్టు జరిగిన అనేక దశాబ్దాల తర్వాత ఈ ప్రతిష్ఠాత్మక మైదానంలో మహిళల టెస్టుకు అవకాశం దక్కింది. ఇంగ్లండ్‌తో జరిగిన పోరులో భారత మహిళల జట్టు 270 పరుగుల తేడాతో విజయం సాధించడం మరో చారిత్రక ఘట్టంగా నిలిచింది. ఈ విజయం మహిళల క్రికెట్ ఎదుగుదలను అంతర్జాతీయ వేదికపై చాటిచెప్పింది. ఐదు దశాబ్దాల క్రితం పరిమిత అవకాశాల మధ్య ప్రారంభమైన భారత మహిళల టెస్టు ప్రయాణం నేడు కొత్త శిఖరాలకు చేరుకుంది. తొలి తరం క్రీడాకారిణులు వేసిన పునాదులపై నేటి తరం ప్రపంచ క్రికెట్‌లో సత్తా చాటుతోంది. మహిళల క్రికెట్‌కు పెరుగుతున్న ఆదరణ, అవకాశాలు, పెట్టుబడులు ఈ ప్రయాణంలో

పాక్ విజయానికి వారం సెలవు ఇవ్వాల్సిందే

ప్రధాని షహబాజ్ షరీఫ్‌పై ట్రోల్స్ వర్షం!


హాంకాంగ్, అక్టోబర్ 31 : పాకిస్థాన్ ప్రధాని షహబాజ్ షరీఫ్‌పై సోషల్ మీడియాలో నెటిజన్లు తీవ్రస్థాయిలో ట్రోల్స్ వర్షం కురిపిస్తున్నారు. ఒక చిన్న క్రికెట్ టోర్నమెంట్‌లో భారత్‌పై పాకిస్థాన్ సాధించిన సాధారణ విజయానికి ఆయన స్పందించిన తీరే ఇందుకు ప్రధాన కారణమైంది. ప్రధాని చూపించిన అత్యుత్సాహం చూసి నెటిజన్లు తీవ్ర ఆశ్చర్యానికి గురయ్యారు. హాంకాంగ్ సిక్సెస్ టోర్నమెంట్‌లో భాగంగా శుక్రవారం భారత్, పాకిస్థాన్ జట్ల మధ్య లీగ్ మ్యాచ్ జరిగింది. ఈ పోటీలో పాకిస్థాన్ జట్టు 4 వికెట్ల తేడాతో విజయం సాధించింది. అనధికారిక హోదా ఉన్న ఈ చిన్న టోర్నమెంట్ గ్రూప్ మ్యాచ్‌లో తమ జట్టు సాధించిన విజయానికి ప్రధాని షరీఫ్ అమితానందంతో ఉప్పొంగిపోయారు. అత్యంత ఉత్సాహంతో తమ జట్టు సభ్యులను ఆకాశానికెత్తుతూ ఆయన ఎక్స్ వేదికగా ఒక పోస్టు చేశారు. "భారత్‌పై అద్భుతమైన విజయాన్ని అందుకున్న మన కుర్రాళ్లకు హృదయపూర్వక అభినందనలు. అదొక అత్యుత్తమమైన మ్యాచ్. మన క్రీడాకారులకు నిరంతరం మద్దతు ఇవ్వడంలో అంకితభావంతో పనిచేసిన పీసీబీ చైర్మన్ మోసిన్ నఖ్వీ, ఆయన బృందానికి నా ప్రత్యేక అభినందనలు"

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...



అను కపూర్ వ్యాఖ్యలపై తమన్నా స్పందన!

సినీ వరిశ్రమలో నటీమణుల అందం, శరీరాకృతిపై కొందరు చేసే వ్యాఖ్యలు అప్పుడప్పుడు వివాదాలకు దారితీ స్తుంటాయి. తాజాగా బాలీవుడ్ నటి తమన్నా భాటియా గతం లో తనపై సీనియర్ నటుడు అను కపూర్ చేసిన వ్యాఖ్యలపై స్పందిం చారు. మహిళల శరీరాకృతిపై బహిరంగంగా వ్యాఖ్యలు చేయడం సరైన పద్ధతి కాదని ఆమె అభిప్రా యపడ్డారు. ఇలాంటి మాటలను పట్టించుకోకుండా తన పని మీదే దృష్టి పెడతానని స్పష్టం చేశారు. అను కపూర్ వ్యాఖ్యలతో అప్పట్లో వివాదం 2025లో విడుద లైన 'స్త్రీ 2' చిత్రంలోని 'ఆజ్ కీ రాత్' ప్రత్యేక గీతంలో తమన్నా కనిపిం చారు. ఈ పాట గురించి ఓ ఇంటర్వ్యూ లో మాట్లా డిన అను కపూర్.. తమన్నా అందం, శ రీరాకృతిని ప్రస్తావి స్తూ చేసిన వ్యాఖ్యలు అప్పట్లో చర్చకు దారితీశాయి. ముఖ్యంగా ఆమె శరీరాన్ని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలపై సామాజిక మాధ్యమాల్లో పలువురు అభ్యంతరం వ్యక్తం చేశారు. మహిళల గౌరవానికి ప్రాధా న్యం ఇవ్వాలి తాజా గా ఓ మీడియా సమావేశంలో ఈ వివాదంపై స్పందిం చిన తమన్నా.. మహి ళల శరీరాకృతిపై ఇతరులు బహిరం గంగా వ్యాఖ్యలు చేయ డం ఎంతవరకు సమంజ సమని ప్రశ్నించినట్లు కథనాలు పేర్కొ న్నాయి. తోటి నటుల నుంచి ఇలాంటి వ్యాఖ్య లు రావడం నిరాశ కలిగి స్తుందని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రతి ఒక్కరూ ఇతరుల వ్యక్తిగత గౌరవం, హక్కుల ను కాపాడాలని సూచించారు.



నాలుగు రాష్ట్రాల్లోనూ రూ.75 కోట్ల వసూళ్లు!

సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన తాజా చిత్రం 'జైలర్ 2' బాక్సాఫీస్ వద్ద దూసుకెళ్తోంది. 2023లో విడుదలై ఘన విజయం సాధించిన 'జైలర్'కు కొనసాగింపుగా వచ్చిన ఈ సినిమాపై మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. దర్శకుడు నెల్సన్ దిలీప్‌కుమార్ తెరకెక్కించిన ఈ యాక్షన్ చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ వసూళ్లు సాధిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే రూ.800 కోట్ల మార్కుకు చేరువైన ఈ సినిమా మరో అరుదైన ఘనతను సొంతం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతోంది. నాలుగు ప్రాంతాల్లో రూ.75 కోట్లకు పైగా 'జైలర్ 2' వసూళ్లలో ప్రాంతాలవారీగా సాధించిన రికార్డు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. తమిళనాడు, తెలుగు రాష్ట్రాలు, కర్ణాటక, కేరళ ప్రాంతాల్లో ఒక్కొక్కటిగా రూ.75 కోట్లకు పైగా వసూళ్లు సాధించిన తొలి చిత్రంగా నిలిచినట్లు కథనాలు పేర్కొంటున్నాయి. సాధారణంగా ఒక సినిమా సొంత రాష్ట్రంలో ఎక్కువ వసూళ్లు సాధించడం సహజం. అయితే ఇతర భాషా ప్రాంతాల్లోనూ ఇదే స్థాయిలో ఆదరణ పొందడం విశేషంగా మారింది. అన్ని భాషల్లోనూ తలైవా క్రేజ్ తెలుగు రాష్ట్రాల్లో రజనీకాంత్‌కు ఉన్న అభిమాన బలం మరోసారి ఈ సినిమా వసూళ్ల ద్వారా కనిపిస్తోందని సినీ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి. కర్ణాటక, కేరళలోనూ ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించినట్లు సమాచారం. దీంతో ప్రాంతీయ భాషల హద్దులను దాటి రజనీకాంత్‌కు ఉన్న ఆదరణ మరోసారి చర్చనీయాంశమైంది. ప్రపంచవ్యాప్తంగా రూ.800 కోట్ల దిశగా సాగుతున్న ఈ చిత్రం మరిన్ని రికార్డులు సృష్టిస్తుందా అన్న ఆసక్తి నెలకొంది. భారీ తారాగణం ప్రత్యేక ఆకర్షణ సన్ పిక్చర్స్ సంస్థ ప్రతిష్టా త్మకంగా నిర్మించిన ఈ చిత్రంలో రజనీకాంత్ ప్రధాన పాత్ర పోషించారు.



'ఎన్‌బీకే 112' పై క్లారిటీ!

నందమూరి బాలకృష్ణ కథానాయకుడిగా, దర్శకుడు కొరటాల శివ తెరకెక్కిస్తున్న ప్రతిష్టాత్మక చిత్రం 'ఎన్‌బీకే 112'పై అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఎస్ఎల్‌వీ సినిమాస్ పతాకంపై సుధాకర్ చెరుకూరి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇటీవల పూజా కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ సినిమాకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో పలు వార్తలు ప్రచారంలోకి వచ్చాయి. ముఖ్యంగా సంగీత దర్శకుడి ఎంపికపై వస్తున్న ఊహాగానాలకు చిత్రబృందం తాజాగా స్పష్టత ఇచ్చింది. అనిరుధ్, జీవీ ప్రకాష్ పేర్లతో ప్రచారం ఈ సినిమా సంగీత బాధ్యతలను తొలుత తమిళ సంగీత దర్శకుడు అనిరుధ్ రవిచందర్ చేపట్టనున్నట్లు వార్తలు వచ్చాయి. అయితే ఆయన ఇతర చిత్రాలతో బిజీగా ఉండటంతో ఈ ప్రాజెక్టు నుంచి తప్పుకున్నారని, ఆయన స్థానంలో జీవీ ప్రకాష్ కుమార్‌ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరిగింది. దీంతో బాలకృష్ణ అభిమానుల్లో గందరగోళం నెలకొంది. ఎక్స్ వేదికగా చిత్రబృందం వివరణసంగీత దర్శకుడిపై వస్తున్న వార్తల నేపథ్యంలో కొరటాల శివ బృందం ఎక్స్ వేదికగా స్పందించింది. సంగీత దర్శకుడి ఎంపిక ఇంకా చర్చల దశలోనే ఉందని స్పష్టం చేసింది. ఇప్పటివరకు ఎవరినీ అధికారికంగా ఖరారు చేయలేదని తెలిపింది. సరైన సమయంలో సంగీత దర్శకుడి వివరాలను ప్రకటిస్తామని వెల్లడించింది. వదంతులను నమ్మవద్దని సూచన చిత్రబృందం ఇచ్చిన వివరణతో అనిరుధ్, జీవీ ప్రకాష్ పేర్లతో సాగుతున్న ప్రచారానికి తెరపడింది. సినిమా చిత్రీకరణ ప్రారంభానికి ముందే ఇలాంటి వార్తలు రావడంతో అభిమానులు అధికారిక ప్రకటనల కోసం ఎదురుచూస్తున్నారు. ఇతర నటీనటులు, సాంకేతిక బృందం వివరాలను కూడా చిత్రబృందం త్వరలో వెల్లడించే అవకాశం ఉంది. అప్పటివరకు అనధికారిక వార్తలను నమ్మవద్దని అభిమానులకు సూచించింది.



మౌనీ రాయ్.. గ్లామర్

బాలీవుడ్ నటి మౌనీ రాయ్ తన అందం, ఫ్యాషన్ శైలితో అభిమా నులను ఆకట్టుకుంటున్నారు. తాజాగా ఎరుపు రంగు దుస్తుల్లో అందంగా ముస్తాబై ఫొటోలకు పోజులిచ్చారు. ఈ చిత్రాలను సామాజిక మాధ్య మాల్లో పంచుకోవడంతో అభిమానుల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. తనదైన శైలిలో గ్లామర్ మెరుపులు అద్దుతూ మరోసారి నెట్టింట సందడి చేస్తున్నారు. ఎరుపు దుస్తుల్లో ప్రత్యేక ఆకర్షణతాజా ఫొటోషూట్‌లో మౌనీ ఎరుపు రంగు దుస్తుల్లో కనిపించారు. ఆధునిక అలంకరణ, ఆకట్టుకునే భంగిమలతో కెమెరా ముందు పోజులిచ్చారు. ఆమె ఎంపిక చేసుకున్న దుస్తులు, ఆభరణాలు, అలంకరణ ఫొటోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అభిమానుల నుంచి ప్రశంసలు మౌనీ పంచుకున్న చిత్రాలు సామాజిక మాధ్యమాల్లో అభిమానులను ఆకట్టుకుంటున్నాయి. ఆమె అందాన్ని, ఫ్యాషన్ అభిరుచిని ప్రశంసిస్తూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. కొత్త ఫొటోషూట్ అంటూ పలువురు వాటిని పంచు కుంటున్నారు. సినిమాలతో పాటు ఫ్యాషన్‌లోనూ గుర్తింపు బుల్లితెరతో కెరీర్ ప్రారంభించిన మౌనీ రాయ్.. ఆ తర్వాత బాలీవుడ్‌లోనూ నటిగా గుర్తింపు తెచ్చుకున్నారు.

ఎనిమిది నెల్లోనే రూ.120 కోట్ల వ్యాపారం!

టాలీవుడ్ నటి సమంత రూత్ ప్రభు సినిమాలతో పాటు వ్యాపార రంగంలోనూ తనదైన ముద్ర వేస్తున్నారు. నటిగా ప్రేక్షకులను అలరిస్తూనే, వివిధ రంగాల్లో పెట్టుబడులు పెడుతూ వ్యాపారవేత్తగా ఎదుగుతున్నారు. తాజాగా ఆమె స్థాపించిన సుగంధ ద్రవ్యాల బ్రాండ్ 'సీక్రెట్ ఆల్కెమిస్ట్' భారీ వ్యాపారం సాధించిందనే వార్త చర్చనీయాంశంగా మారింది. ప్రారంభమైన కేవలం ఎనిమిది నెల్లోనే ఈ సంస్థ సుమారు రూ.120 కోట్ల టర్నోవర్ నమోదు చేసిందని ప్రచారం జరుగుతోంది. ఎనిమిది నెల్లోనే భారీ టర్నోవర్! సమంత కొన్ని నెలల క్రితం 'సీక్రెట్ ఆల్కెమిస్ట్' పేరుతో సుగంధ ద్రవ్యాల బ్రాండ్‌ను ప్రారంభించారు. అంకితా ధడానీ, ఆకాష్ వాలియాతో కలిసి ఈ వ్యాపారాన్ని స్థాపించారు. తాజాగా సంస్థ సాధించిన విజయాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాన్ని కూడా నిర్వహించినట్లు సమాచా రం. ప్రారంభమైన ఎనిమిది నెల్లోనే రూ.120 కోట్ల టర్నోవర్ సాధించిందనే వార్త బయటకు రావడంతో సమంత వ్యాపారంపై ఆసక్తి పెరిగింది. అయితే టర్నోవర్ అంటే సంస్థ మొత్తం అమ్మకాల విలువ మాత్రమే. అది నికర లాభం కాదు. కంపెనీకి వచ్చిన వాస్తవ లాభాల వివరాలు వెల్లడికా వాల్సి ఉంది. పలు రంగా ల్లో సమంత పెట్టుబడులు సమంతకు సుగంధ ద్రవ్యా ల వ్యాపారంతో పాటు పలు రంగాల్లో సంస్థలు, పెట్టుబ డులు ఉన్నాయి. 'సాకి' పేరుతో దుస్తుల వ్యాపా రాన్ని నిర్వహిస్తున్నారు. 'ఏకం' పేరుతో ప్రీ స్కూల్ రంగంలోనూ అడుగుపెట్టారు. 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' పేరుతో నిర్మాణ సంస్థను స్థాపించారు. వీటితో పాటు పికిల్‌బాల్ క్రీడకు సంబంధించిన 'చెన్నై సూపర్ ఛాంప్స్' జట్టుతోనూ ఆమెకు అనుబంధం ఉంది. ఇలా ఒక్కో రంగంలో అవకాశాలను గుర్తిస్తూ వ్యాపార కార్యకలాపాలను విస్తరిస్తున్నారు. నటనతో పాటు వ్యాపారంపైనా దృష్టి కరోనా సమయంలో, అలాగే మయోసైటిస్ సమస్య కారణంగా సినిమాలకు కొంత విరామం ఇచ్చిన సమయంలో వ్యాపార రంగంపై అధ్యయనం చేసి పెట్టుబడులు పెట్టినట్లు సమంత గతంలో వెల్లడించారు. ప్రస్తుతం సినిమాలతో పాటు వ్యక్తిగత జీవితానికీ ప్రాధాన్యం ఇస్తున్న ఆమె, వ్యాపార కార్యకలాపాలపైనా దృష్టి సారిస్తున్నట్లు తెలుస్తోంది. 'సీక్రెట్ ఆల్కెమిస్ట్' సాధించిందని ప్రచారంలో ఉన్న రూ.120 కోట్ల టర్నోవర్ వార్త ఆమె వ్యాపార ప్రయాణంపై మరోసారి చర్చకు దారితీసింది.